క్లుప్తంగా

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



మాగనూర్: మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐకేపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ మేరకు.. జీహెచ్ఎం గురురాజా రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఉచితంగా రెండుజతల దుస్తులను అందిస్తున్నారన్నారు. విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు అనేక వసతులు కల్పిస్తున్నారని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, మమత, మణివర్ధన్, తిరుపతమ్మ, పదమ్మ, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మాగనూర్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆర్ఐ శ్రీశైలం పట్టుకున్నారు. వివరాలిలా.. మండలంలోని గురువలింగంపల్లిలో కొందరు వ్యక్తులు ఇంటింటికీ తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలుచేసి ఆటోలో తరలిస్తున్నారని నమ్మదగిన వారు ఇచ్చిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఆటోలో సుమారు 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని రవాణా చేసినా, కొనుగోలు చేసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

చెరువుల్లో చేపపిల్లల విడుదల



ధన్వాడ: మండలంలోని కొండాపూర్ గ్రామ చెరువులో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో రెండు లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ మేరకు.. మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి పాల్గొని చేప పిల్లలను చెరువులో వదిలారు. మత్స్యకార్మికుల అభివృద్ధికోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యశాఖ ఏడీ రహిమాన్, హన్మంతు, సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్‌కుమార్, నర్సింహులు నాయుడు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బస్‌సెల్టర్ ఏర్పాటు చేయాలి



దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్ గ్రామ స్టేజీ వద్ద బేస్‌మెంట్ లేవల్ వరకు నిర్మించిన బస్‌సెల్టర్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఏఓ జయసుధకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు..ఆ సంఘం మండల అధ్యక్షుడు పెద్దింటి తాయప్ప, చిన్నయ్య, రామకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మంజూరుచేసిన బస్‌సెల్టర్ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ మధ్యలో వదిలేశారన్నారు. అధికారులు స్పందించి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళ అదృశ్యం



జోగులక్ష్మి

కోస్గి:మండలంలోని మాసాయిపల్లి గ్రామానికి చెందిన జోగులక్ష్మి (35) ఈ నెల 22న భర్త జోగు వెంకటయ్యతో కుటుంబ విషయంలో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో బంధువుల ఇళ్లలో, తెలిసిన వారి వద్ద వెతికిన లాభం లేకపోవడంతో తల్లీ కొత్తపల్లి బసమ్మ శుక్రవా రం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్ఐ బాలయ్య తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి

మద్దూరు: మండల కేంద్రంలో తొగుట వీర క్షత్రియ సేవాసమితి జిల్లా స్థాయి 4వ సమావేశం శుక్రవారం చౌడేశ్వరీ ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఈ మేరకు.. జిల్లా అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ.. తొగుటవీర క్షత్రియులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చిన సేవాసమితి ముందుంటుదని తెలిపారు. తొగుట వీరులు అభివృద్ధికోసం కొన్ని తీర్మానాలు చేశారు. వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన తొగుట వీర క్షత్రియులకు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాలరాజు, మోహన్, షీలా బలరాం, నారాయణ, విఠల్, కరెంటుబాల్‌రాజ్, మహాదేవ్, బిచ్చన్న, నర్సింహా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల తీరు మారలే..!



మధ్యాహ్నమే బస్సులో ఊరికి వెళ్తున్న విద్యార్థులు



బాలికల పాఠశాలలో ప్రార్థనకు హాజరైన ఏడుగురు టీచర్లు

నారాయణపేట రూరల్: జిల్లాలో ఎస్ఏ–1 పరీక్షల వేళలో అనుసరిస్తున్న విధానంపై శుక్రవారం 'సాక్షి' దినపత్రికలో ' సారూ.. ఇదేం తీరు?' అనే శీర్షికతో వచ్చిన కథనంపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆరా తీసినట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని అన్ని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు పాఠశాలల తనిఖీపై ఆదేశాలు ఇవ్వడంతో పాటు విద్యార్థులను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు పాఠశాలలో ఉంచుకోవాలని, మధ్యలో వదిలివేయొద్దని వాట్సప్ ద్వారా ఆదేశించారు. అయినప్పటికీ జిల్లా కేంద్రంలోని పాఠశాలలు మధ్యాహ్నమే విద్యార్థులను వదిలివేయడంతో ప్రధాన రూట్లలోని బస్సులలో కనిపించగా, ఇంటీరియల్ ప్లేస్‌లకు చెందిన వారు బస్టాండ్‌లో సాయంత్రం వరకు వేచి ఉన్నారు. ఇక స్థానికంగా ఉండే పిల్లలు మాత్రం సైకిల్‌పై తిరగడం, బారంబావి వద్ద ఈత కొడుతూ కనిపించారు. ఇలా పేరెంట్స్ ఇంట్లోలేని సమయంలో పిల్లలను పంపడంతో ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులను ప్రశ్నిస్తున్నారు. పనిభారం తగ్గించుకునేందుకు విద్యార్థులను వదిలించుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుంది. మరో పక్క ప్రైవేటు స్కూల్‌లలో పరీక్ష సమయం కాని వేళలో స్టడీ అ వర్స్ నిర్వహిస్తూ చదివిస్తుండగా, ప్రభుత్వ పాఠశాలల పిల్లలను బయటకు పంపడంపై మండిపడు తున్నారు. అయితే హైస్కూల్‌లలో షిఫ్టింగ్ విధానం ఈ రోజు సైతం కొనసాగినట్లు తెలుస్తోంది.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం 'సాక్షి' విజిట్ చేయగా పరీక్షల సమయంలో ప్రార్థన చేయడంలేదని, విద్యార్థులు పరీక్ష సమయానికి వచ్చి వెళ్తున్నట్లు చెప్పుకొచ్చారు. గదుల కొరత కారణంగా పిల్లలను పిలిపించడంలేదని హెచ్‌ఎం సత్యనారాయణ సింగ్ దాటవేస్తున్నారు. ఈ విషయమై డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘనితో మాట్లాడగా వెంటనే ప్రార్థన చేయించాలని హెచ్‌ఎంను ఆదేశించడంతో ఆలస్యంగా ప్రార్థన చేయించారు. మొత్తం 17మంది టీచర్లలో ముగ్గురు లీవ్‌లో ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే ప్రార్థనలో ఉన్నారు. ఈ విషయం గుర్తించిన డీఈఓ వెంటనే గరల్స్ హైస్కూల్‌ను తనిఖీచేసి హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడుగుర మినహా మిగితా వారికి సీఎల్ వేశారు.

డంపింగ్ యార్డును సందర్శించిన కమిషనర్లు



చెత్తను పరిశీలిస్తున్న మున్సిపాలిటీల కమిషనర్లు

నారాయణపేట: పేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డంపింగ్‌యార్డును (ఎఫ్ఎస్‌టీపీ, సెగ్రిగేషన్ ప్లాంట్, అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, బయోమైనింగ్ సెంటర్‌లను) వివిధ మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. పట్టణంలోని గృహాలనుంచి సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరుచేసి వాటినుంచి పునర్వినియోగ వస్తువులను సేకరించి మండే స్వభావంగల బ్రికెట్స్ తయారీ విధానం, డీజిల్‌కు ప్రత్యామ్నయ ఆయిల్ తయారీ విధానం, మానవ వ్యర్థాల శుద్ధికరణద్వారా వచ్చిన నీటి పునర్వినియోగ విధానం, తడిపొడి చెత్తనుంచి కంపోస్ట్ ఎరువుతయారీ తదితర కార్యమాలును పరిశీలించారు. వివిధ మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిట్టెంపై వ్యాఖ్యలు హాస్యాస్పదం



మక్తల్: నియోజకవర్గంలో సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ల నుంచి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరందించిన ఘనత మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికే దక్కిందని బీఆర్ఎస్ నాయకులు చిన్నహన్మంతు, మొగులప్ప, రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో 150పడకల ప్రభుత్వ ఆస్పత్రి, కోర్టు, డిగ్రీకళాశాల, అగ్నిమాపక కేంద్రం, నిర్వాసితులకు నిధులు మంజూరు వంటి పనులను మాజీ ఎమ్మెల్యే చిట్టెం హయాంలోనే చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జుట్ల శంకర్, నర్సింహారెడ్డి, మన్ననన్, శివారెడ్డి, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

మరో పోరాటానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు కల్యాణ్ మాదిగ

నారాయణపేట: సుప్రీం కోర్టు తీర్పు నిర్ణయాన్ని అమలు చేయకుండా మాదిగ జాతి వంచిస్తున్న సీఎం రేవంత్ ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ మాదిగ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో వివిధ దళిత సంఘాల అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 30న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లలో కేంద్రంలో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని దళిత సంఘాలను పిలుపునిచ్చారు. సీఎం పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదన్నారు. వివిధ దళిత సంఘాల ప్రతినిధులు గడ్డం కృష్ణయ్య, హన్మంతు, వెంకటేష్, సత్యనారాయణ, అబ్దుల్ అజీజ్‌ఖాన్, చంద్రకాంత్, సునీల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



మాగనూర్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 సంవత్సరంలో రమేష్‌తో కలిసి చదువుకున్న తోటి విద్యార్థులు శుక్రవారం అతడి కుటుంబానికి ఆర్థిసాయంగా రూ. 50వేలు అందజేసి ఉధారతను చాటుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు రమేష్ ఆకాల మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పదోతరగతి మిత్రులు పాల్గొన్నారు.

విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం



మాట్లాడుతున్న సాయికుమార్

నారాయణపేట రూరల్: విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఆ సంఘం సదస్సు నిర్వహించి మాట్లాడారు.. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతుందని, గత మూడేళ్లుగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ఆపడం సరికాదన్నారు. అనంతరం కళాశాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కవిత, కార్యదర్శిగా హరికృష్ణ, కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా మేఘన, అనిల్‌తోపాటు 15మందిని కార్యవర్గసభ్యులుగా నియమించారు. నాయకులు గౌస్, వెంకటేష్, సాగర్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

అన్నపై తమ్ముడి దాడి: కేసునమోదు

ఊట్కూర్: మండలంలోని నిడుగూర్తిలో అన్నబాబుపై తమ్ముడు శంషోద్దీన్ దాడిచేసిన సంఘటనలో తమ్ముడిపై కేసునమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ కృష్ణంరాజు తెలిపారు. వివరాలిలా.. పక్షం రోజుల క్రితం అన్నబాబు వద్దకు శంషోద్దీన్ వెళ్లి పిల్లలకు చిన్న సైకిల్‌ను అడిగి ఇంటికి తీసుకెళ్లాడు. ఉదయం సైకిల్ తిరిగి ఇవ్వమని అన్న అడుగగా తమ్ముడు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి గొడవకు దారితీసింది. దీంతో పక్కనే ఉన్న కర్రతో తమ్ముడు అన్నపై దాడి చేయడంతో తలకు తీవ్రంగా గాయమైంది. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించి బాధితుడి ఫిర్యాదు మేరకు తమ్ముడిపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సమగ్ర విచారణ చేపట్టాలి



ఏఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నారాయణపేట: గతంలో డీసీపీఓగా పనిచేసిన డీజే కుసుమలత అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం కలెక్టరేట్ ఏఓ జయసుధకి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు.. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షుడు బాలప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ... జిల్లాలో బాలల సంరక్షణకోసం శిశు సంక్షేమ శాఖ పరిధిలోని డీసీపీఓ పోస్టు తక్షణమే భర్తీచేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, జిల్లా అధ్యక్షుడు పవన్, నాయకులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల బృందం హాజరై విద్యార్థుల ఎత్తు, బరువుతోపాటు హిమగోబ్లిన్ శాతం పరిశీలించారు. చిన్నచిన్న రోగాలను మందులను అందించారు. అదేవిధంగా హెల్త్ సమస్యలను కలిగిన వారికి రక్తపరీక్షలు చేపట్టారు. అనంతరం అనారోగ్య సమస్యలకు కారణాలు తెలియజేశారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుదర్శన్, అధ్యాపకులు రషీద్, వెంకట్రాములు, హన్మంతు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయం



నూతన కార్యవర్గంతో మండల నాయకులు

దామరగిద: రైతులకు ఏ సమస్య ఉన్న ముందుండి పోరాడే సంఘం భారతీయ కిసాన్ సంఘ్ అని మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్, సుభాష్ అన్నారు. శుక్రవారం మండలంలోని గత్ప గ్రామంలో బీకేఎస్ గ్రామ సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు.. సంఘం రైతులకు అందించే సేవలను సమస్యల పరిష్కారంలో తీసుకునే చొరవను వివరించారు. ప్రభుత్వం రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, పెండింగ్ ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ సంఘం అధ్యక్షుడిగా బి. నర్సప్ప, కార్యదర్శిగా వెంకటప్ప ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అదుపు తప్పి బొలెరో వాహనం బోల్తా

మరికల్: అదుపు తప్పి పత్తితో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో ప్రమాదం తప్పింది. భూత్పూర్ మండలం వెనకిచెర్ల గ్రామంలోని కొందరు రైతులు శుక్రవారం బొలెరో వాహనంలో పత్తినిలోడు చేసుకుని రాయచూర్ మార్కెట్‌కు తీసుకెళ్తుండగా మరికల్ మండలం ఎలిగండ్ల స్టేజీ సమీపంలో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంత ఊపిరి పిల్చుకున్నారు. మరో వాహనంలో పత్తిని మార్కెట్‌కు తరలించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఊట్కూరు: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ సంఘం ఎనలేని కృషి చేస్తుందని మండల అధ్యక్షుడు కృష్ణ అన్నారు. శుక్రవారం పెద్దపొర్ల, పులిమామిడి, మల్లేపల్లి, కొల్లూరు తదితర పాఠశాలలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో 3 డీఏలు అమలు చేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంచంద్రయ్య, నర్సింగప్ప, గోపాల్, బన్నేష్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మరికల్: మండలంలోని జిన్నారం గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు.. చిత్తనూర్, జిన్నారం, కన్మనూర్, ఎక్లాస్‌పూర్ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రజాపాలన తీసుకొచ్చిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రాబోయే రోజులు ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, నంబీ దేవేందర్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, చెన్నయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్‌శెట్టి, కృష్ణయ్య, విజయ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయినిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ బకాయి నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లను తీసుకునేందుకు ప్రైవేట్ కళాశాలలు నిరాకరిస్తున్నాయని చెప్పుకొచ్చారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భాను ప్రకాష్, నవీన్, శివకుమార్ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



హైదారాబాద్‌కు వెళ్తున్న మున్సిపల్ కార్మికులు

నారాయణపేట: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ.. పేట నుంచి చలో హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ మేరకు.. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జెండా ఊపి మాట్లాడారు... పట్టణాలలో పరిశుభ్రత, మంచినీరు అందించడం తదితర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. బీ ఆర్ఎస్ పరిపాలనలో కార్మికవర్గం అరిఘోషకు గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం చెప్పుకుంటున్న సీఎం రేవంత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. హైదారాబాద్ తరలిన వెళ్లిన వారిలో యూనియన్ అధ్యక్షుడు హన్మంతు, కో–శాధికారి సాయిలు, నాయకులు గోపి, నర్సింహ, గోవిందు తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



మక్తల్: మండలంలోని కర్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో భాగంగా ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు వారికి ఆత్మీయ వీడ్కోలు పలికి సన్మానించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. వెంకటేష్, మారుతి, ప్రతిభ, రమ్య, అశాజ్యోతి, కల్పన పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పశువులకు టీకా వేస్తున్న పశువైద్యసిబ్బంది

నారాయణపేట రూరల్ : మండలంలోని శేర్నపల్లిలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఈశ్వర్ రెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. పశువుల పెంపకం, వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిరుద్, ఆచార్య, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

నర్వ: మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండలంలోని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మున్నూరుకాపు సంఘం గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా పోతిరెడ్డి శరత్, శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోడల తిమ్మారెడ్డి, ఆటో అయ్యన్న, కో–శాధికారిగా మచ్చేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా గోడల వాసారెడ్డి, అయ్యన్న, ఎల్లారెడ్డి, సభ్యులుగా గోడల హరీష్, వెంకట్రామారెడ్డి, రెడ్డెన్న రవి, మహేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు కుర్మారెడ్డి, హన్మంత్‌రెడ్డి, శేఖరరెడ్డి, పల్లె అంజి, జనార్ధన్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

నారాయణపేట రూరల్ : ప్రభుత్వం జీపీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని టీయూసీఐ సంఘం నాయకులు నర్సింహులు, రాము డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించి ర్యాలీగా ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం అందించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, జీఓ 51ను సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటయ్య, నర్సింహ, కృష్ణయ్య, రాజు, శ్రీను, హన్మంతు, రాములు, లక్ష్మి, మల్లేష్, అంజిలమ్మ, చెన్నమ్మ, నారాయణ, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



విద్యార్థులతో మాట్లాడుతున్న డా. విజయ్‌కుమార్

ఊట్కూరు: సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని రిటైర్డ్ డీఈఓ డా. విజయ్‌కుమార్ అన్నారు. సత్యశోధక్ పాత్రయాత్రలో భాగంగా శుక్రవారం 24వ రోజు బిజ్వార్ గ్రామానికి చేరుకున్నారు. ఆయనకు ముగ్దుంపూర్, బిజ్వార్ గ్రామాల యువకులు, విద్యార్థులు, రైతులు ఘన స్వాగతం పలికారు. బిజ్వార్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతోజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ సూచించిన అహింసా, శాంతి అనే మార్గాలు ఆచరణీయమని ఆయన అన్నారు. గ్రామాల్లో మద్యం, మత్తు పదార్థాల వాడకాన్ని యువకులు, విద్యార్థులు ముందుండి నివారించాల్సిన అవసరం ఉందన్నారు. యువత యోగా, పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే మహానీయుల జీవితచరిత్రలను చదివి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, నాగేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, కృష్ణయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వనమోదు



మరికల్‌లో సభ్యత్వనమోదులో పాల్గొన్న నాయకులు

నర్వ: ప్రధాని మోదీ సారథ్యంలో దేశం దూసుకుపోతుందని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాథర్చేడ్‌లో బీజేపీ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు.. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదును ఆన్‌లైన్ చేయించారు. గ్రామంలో 125 మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి బీజేపీ ప్రాథమిక సభ్యత్వాన్ని స్వీకరించారన్నారు. మండల కన్వీనర్ జగన్నాథం, ఆర్మీ హన్మంతు, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కృష్ణయ్య, నరేందర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, గోవర్ధన్, నరేష్, సురేందర్‌రావు పాల్గొన్నారు.

మరికల్: జిల్లాలోని బీజేపీ తిరుగులేని పార్టీగా బలోపేతం చేసేందుకు సభ్యత్వాల నమోదు కార్యక్రమం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నర్సన్‌గౌడ్, రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పస్పులలో శుక్రవారం పార్టీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు చేయించారు. భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వేణు, శ్రీరాం, రమేష్, రాజేష్, నరేష్‌గౌడ్, హన్మంతు, నర్సింహాచారి, శేఖర్‌రెడ్డి, వెంకటేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.